RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...


చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 242 పేజీలు - 08 శుక్రవారం 25 జులై 2025

## ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

**- మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై24:** ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లు-గా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారి పోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగా సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు...
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై24:** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా మిగతాది 2లో...




## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

- తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు
- సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై24:** కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు మిగతా2లో...

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సిఎం, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై24:** తెలంగాణ లో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు మిగతా2లో...

## భారత టెక్కీలను దూరం పెట్టండి







## బండి సంజయ్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాన్‌బెయిలబుల్ వారెంట్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై24:** కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ మిగతా2లో...

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

- ☛ అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- ☛ కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ






## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై24:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు మిగతా2లో...

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై24:** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లోమాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. మిగతా2లో...

# కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటు న్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనక బడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. కుల గణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ- పాత్ర అద్భు తం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.


# బండి సంజయ్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాన్‌బెయిలబుల్ వారెంట్

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. హుజూరాబాద్ ఎన్నికల ప్రచారానికి సంబంధించి నమోదైన కేసులో కోర్టు ఎదుట హాజరు కావాలని ఎన్నిసార్లు నోటీసులు పంపినా బండి సంజయ్ హాజరు కాకపోవడంతో కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున వ్యక్తిగత హాజరుకు మరికొంత సమయం కావాలని కొరుతూ బండి సంజయ్‌న్యాయవాది రీకాల్ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈ నెల 30వ తేదీన హాజరైయ్యేందుకు అనుమతి కోరనున్నారు. మరోక కేసులో రాష్ట్ర మంత్రికి సైతం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారి అయింది. రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఎన్నికల సందర్భంగా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లలో కేసు నమోదైంది. ఈ కేసు విచారణకు మంత్రి ఉత్తమ్ గైర్హాజరు కావడంతో నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కాగా, ఇప్పటికే ఈ కేసును కొట్టివేయాలంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# సాగర్ కుడికాల్వ నుంచి ఏపికి నీరు విడుదల

- అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- కెఆర్‌ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై24:** శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహిం చారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మ తుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

# కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగాప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ



**తొలి అక్షరం/లండన్,జులై, 24:** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేద రటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వ విద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

**తొలి అక్షరం/వాషింగ్టన్,జులై, 24:** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని




కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్ర దేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**తొలి అక్షరం/భద్రాచలం,జూలై24:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద



ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

# మానవత్వం పరిమళించే..

**● పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఔదార్యం ● కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితులకు రూ. 3 లక్షల చెక్కు అందజేత ● ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించిన కేటీఆర్సామాజిక సేవలను ఉధృతం చేయాలని కేటీఆర్ పిలుపు ● ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేటీఆర్, మాజీ ఎంపీ కవిత ● తెలంగాణ మార్గదర్శి కేటీఆర్ - ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఈ విషయంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నిరూపించారని, తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల సహాయార్థం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు లక్షల రూపాయలు చెక్కు తన చేతుల ద్వారా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకమరామారావు (కేటీఆర్) అభినందించారు. బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన జన్మదిన వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. కేటీఆర్ చేతుల మీదుగా 3లక్షల చెక్కును ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తల సేమియా వ్యాధిగ్రస్తులకు చెక్కును అందజేశారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని అభినందిస్తు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులను సామాజికంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. తన జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలు ఆర్థికంగా ఇతర రూపకంగా చేపట్టిన అభిమానులకు పార్టీ ప్రజాప్రతినిధులకు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయర్థం ఉమ్మడి పాలమూరు జిల్లా తరపున 3 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ ఎన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మార్గదర్శక నిలవాలని తెలంగాణ అభివృద్ధి విషయంలో ఒక దిక్సూచిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయేది తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు.

# బీసీ వర్గాల ప్రాధాన్యతనే ముఖ్యం

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**● ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన ఎమ్మెల్యే శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఆయనతో పాటు మరికొందరు ముఖ్యమైన ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రానికి కీలకమైన విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా ఢిల్లీ పర్యటన కొనసాగనుందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం శంకర్ ఢిల్లీ పయనమయ్యారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఈ సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు. ముఖ్యంగా బీసీ వర్గాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీతో రేవంత్ కీలక సమావేశం నిర్వహించనున్నారని సీఎం రేవంత్ ఈ పర్యటనలో ప్రధానమంత్రి మోదీతో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలవనున్నారనీ పేర్కొన్నారు. బీసీలకు సమాన న్యాయం కల్పించేందుకు అవసరమైన చట్టసవరణలపై రాష్ట్రపతి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే ఈ అభ్యర్థనకు సానుకూల స్పందన వచ్చే అవకాశాలున్నట్లు ఎమ్మెల్యే శంకర్ భావిస్తున్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేతలతోనూ సీఎం సమావేశం కానున్నారనీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో భేటీ అయి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ వెంట రాష్ట్ర మంత్రులు, ముఖ్య అధికారులు కూడా ఢిల్లీకి వచ్చారని ఈ పర్యటన రాష్ట్ర రాజకీయ పరిపక్వతకు దోహద పడేలా ఉండనుందనీ తాను కూడా ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపారు.



# కుమ్మరి సంఘమా ఆధ్వర్యంలో అన్నదాన పుణ్యకార్యం నిర్వహణ

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని గురువారం కీ,, శే మొగిలిగిద్ద (కుమ్మరి) నడికూడా నారాయణ మరియు షాద్ నగర్ ఎల్లయ్య (కుమ్మరి) కీ,, శే,, లక్షమామ్మ మరియు కీ,, శే,, (ఎస్ టీ ఓ) రాములు జ్ఞాపకార్థం నిమిత్తం వీరి కుమారులు ఆధ్వర్యంలో షాద్ నగర్ కుమ్మరి సంఘం అధ్యక్షులు శ్రీ నడికూడా శ్రీశైలం నారాయణ,(ఎస్ టీ ఓ) రాములు పెద్ద కోమరుడు జ్ఞానేశ్వర్ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఇట్టి పుణ్య కార్యక్రమం ప్రతి నెలలో ఒక్క రోజు (అమావాస్య)రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమం ప్రారంభించుటకు విచ్చేసిన షాద్ నగర్ నియోజకవర్గం కుమ్మరి బంధు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని ఇట్టి పుణ్య కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.అన్న దాతలు నడికూడా శ్రీశైలం కీ,, శే,, నారాయణ షాద్ నగర్ కుమ్మరి సంఘం అధ్యక్షులు ,ఎల్లయ్య జ్ఞానేశ్వర్ రాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులురాయికల్ శ్రీనివాస్,పెంజర్ల రమేష్,శ్రీశైలం, కృష్ణ, సాయిలు, దుసకల రమేష్, డ్రైవర్ కృష్ణయ్య, టైలర్ శ్రీను, ఆటో శ్రీను, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# పత్రిక స్వేచ్ఛను దుర్వినియోగ పరచొద్దు

**● జర్నలిస్టులకు తహశీల్దార్ యూనియన్ నేతల విజ్ఞప్తి ● సమస్యాత్మక వార్తలు రాసే ముందు అధికారుల వివరణ తీసుకోండి**




**తొలి అక్షరం/హన్మకొండ జులై 24:** ఆన్లైన్ పత్రిక విలేకరులు తప్పుడు వార్తలు రాసి మానసిక వేదనకు గురి చేస్తున్నారని హనుమకొండ జిల్లా అయినవోలు మండల తాసిల్దార్ విక్రం కుమార్ అన్నారు. గురువారం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో వరంగల్ జిల్లా తహసిల్దార్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఏకైక శాఖ రెవెన్యూ శాఖ అని, గత ప్రభుత్వం ఇప్పటికే రెవెన్యూ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించిందని, అయినా అవి ఏమీ పట్టించుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తున్నామని, ఒక ఆన్లైన్ పత్రిక వారు అసత్య ప్రచురణాలు చేసి, బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నారని వారిపై మాత్రమే ఫిర్యాదు చేశామని, ఎవరికైనా తమపై అనుమానాలు ఉంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని, కానీ ఆర్థికంగా డబ్బులు ఇస్తావా? లేదా? అని బెదిరింపులకు పాల్పడడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యానని దీంతో పోలీసులు ఆశ్ర యించానని విక్రమ్ కుమార్ తెలిపారు. జర్నలిస్టులు తమకు గల పత్రిక స్వేచ్ఛను దుర్వినియోగ పరచ ద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే తనకు మీడియా పట్ల అపారమైన నమ్మకం ఉందని, మీడియా, పత్రిక విలేకరులపై కోపంతో కాదని అయినవోలు ఎమ్మార్వో విక్రం కుమార్ తెలిపారు. మీడియా సమా వేశంలో వరంగల్ తాహాసిల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తాసిల్దార్ బండి నాగేశ్వరరావు, హసన్ పర్తి తాసిల్దార్ ప్రసాద్, రాయపర్తి తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **రిమాండ్లో రిపోర్టర్లు...** రెండు రోజుల క్రితం ఐనవోలు తహసిల్దార్ ను 2 లక్షల రూ.ల డబ్బులు డిమాండ్ చేసిన విషయంలో పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసుల సూచన మేరకు 10 వేలు ఫోన్ పే ద్వారా, 30 వేల నగదు కార్యాలయంలో రిపోర్టర్లకు ఇస్తుండగా మాటు వేసిన పోలీసు లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, ఇద్దరు రిపోర్టర్ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు.

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలి

**- రామడుగు ఎస్ఐ కె.రాజు**



**తొలి అక్షరం/రామడుగు,జూలై24:** రామడుగు మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యే రోడ్లు వంతెనలు మీదుగా ప్రయాణించవద్దు. తెగిపడిన విద్యుత్ తీగలు కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండండి వాటిని తాకవద్దు .ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా 100 డయల్ కి తెలియజేయండి. ఎత్తైన ప్రదేశాల్లో ఫోన్లు మాట్లాడడం,ఎడ్ల బండ్లు, ద్విచక్ర వాహనాలు నడపడం మానుకోండి. శిథిలావస్థలో ఉన్న ఇంటిలో నివసించవద్దు.చేపలు పట్టడానికి కానీ, ఇతర అవసరాలకు కోసం కానీ కెనాల్ వద్దకి వెళ్ళరాదు. ఇతర తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు తగిన సమాచారం ఇవ్వాలని రామడుగు ఎస్ఐ రాజు తెలియజేయడమైనది SI Ramadugu -8712670767

# మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/కురవి జూలై 24:** డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో గురువారం కురవి మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్ లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కురవి మండల మాజీ జడ్పిటిసి బండి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బండి వెంకటరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు సంతోషంగా మరో 40 సంవత్సరాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంల కురవి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మహబూబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్,ఓడిసియంఎస్ మాజీ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి, బండి లక్ష్మారెడ్డి, బాదావత్ రాము నాయక్, బండి శీను, అంబటి వెంకటనారాయణ, బాలగాని శ్రీనివాస్ గౌడ్, మోహన్ రావు, రజనీకాంత్, రాజేందర్, శరత్, గుండ్రాతిమడుగు తాజా మాజీ సర్పంచ్ జంగిలి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 44వ డివిజన్‌కు మున్సిపల్ కమిషనర్ పర్యటన....

**-ఎక్స్ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్(మార్షల్)...**




**తొలి అక్షరం/కరీంనగర్ జూలై24:** రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా కరీంనగర్ లోని 44వ డివిజన్ లోగల సాహేత్ నగర్, శర్మనగర్, సాయి నగర్,లోని లోతట్టు ప్రాంతాల లో, వర్షం కారణంగా పెద్ద డ్రైన్, తెగి ఇండ్లలోకి నీళ్లు రావడం తో నివాసులు ఆందోళన చెందుతున్నారు. డివిజన్ ఎక్స్ కా ర్పొరేటర్ మెండి చంద్రశేఖర్ పిలుపుమేరకు మున్సిపాల్ కమి షనర్ ప్రఫుల్ దేశాయ్, డివిజన్లో పర్యటించి అక్కడి పరిస్థితులను చూసి మున్సిపల్ ఇంజనీర్ విభాగం వారికి తక్షణమే డ్రైన్, మరియు రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ తో పాటు డివిజన్ పెద్దలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు బుక్స్ పెన్నులు , పలు హాస్పిటల్లలో పండ్లు బ్రెడ్ పంపిణీ ,జిల్లా నాయకులు ఎండి కాజా మియా**




తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 24: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 49వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎండి కాజా మియా కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులకు బుక్స్ పెన్నులు పలు ప్రైవేట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు కార్యక్రమంలో వెంకన్న. సతీష్. రమేష్. పూలమ్మ. మంగమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ట్రిపుల్ ఐటీ సీట్ సాధించిన విద్యార్థి



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 24: మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, మేచరాజుపల్లి ప్రభుత్వ హై స్కూల్ లో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి 553 మార్కులు సాధించిన సముద్రాల ప్రశాంతి బాసర ట్రిపుల్ ఐటి సీటుకు ఎంపిక అయింది. ప్రశాంతిని పాఠశాల హెచ్ఎం జె మంగతాయి,ఏఏపిసి ఛైర్పర్సన్ పెరుమాండ్ల కవిత, ఉపాధ్యాయులు శశి కుమార్,చాంద్, స్వామి, కరుణాకర్, హరిసింగ్, జనిత, మధుకర్, రాజు, రమేష్, షఫీ, చంద్రయ్య, పాషా, కట్టమల్లు, గ్రామస్తులు అభినందించారు.

## నూతన డ్రోన్‌ను ఆవిష్కరించిన డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్




తొలి అక్షరం/దంతాలపల్లి జులై 24: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని FPO వారి ఆధ్వర్యంలో నూతన డ్రోన్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్,అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సులభ తరంగా వ్యవసాయంకు అనుగుణంగా ఈ డ్రోన్ ల వాడకం మరింతగా అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాము,తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టునాయక్, కొడుపుగంటి హరికృష్ణ, పెండ్యాల నరేష్, దుండి వెంకటేశ్వర్లు, సంపేట సురేష్, అంకం సతీష్ పాల్గొన్నారు.

## తీజ్ పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**- బంజారా అక్క చెల్లెల్లతో డాన్స్ చేసిన బీర్ల అయిలయ్య**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం కెవుల తండాలో బంజారాల తీజ్ పండుగ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.గిరిజన ప్రజలు సంప్రదాయ దుస్తువులతో నృత్యం చేస్తూ అందరిని ఆకర్షించారు.నవ ధాన్యాలను బుట్టలో వేసి తొమ్మిది రోజుల పాటు పూజలు చేసి దానిని తలలో పెట్టుకోని ఊరేగింపు చేస్తారు.ఈ పండుగలో బీర్ల అయిలయ్య పాల్గొని వారితో కలిసి డాన్స్ చేశారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**● సంక్షేమంలో దూసుకు వెళ్తున్న ప్రజా ప్రభుత్వం ● డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ కుమార్ యాదవ్**



తొలి అక్షరం/నరసింహుల పేట జులై 24: ఇందిరమ్మ రాజ్యం తోనే ప్రతి ఇల్లు అభివృద్ధి చెందుతుందని డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందాలంటే పేదవారి ఇల్లు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యమని తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రం దివాలా తీసి నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని వారు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిమండలి అహర్నిశలు శ్రమిస్తూ సంక్షేమ పథకాలను అందించడంలో ముందంజలో ఉన్నదని తెలంగాణ రాష్ట్రం వైపు భారత దేశ చూపు పడిందని వారి పేర్కొన్నారు. భవిష్యత్తులో గులాబీ పార్టీ కనుమరుగవడం ఖాయమని వారు తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ మెమోరాండం సమర్పణ




తొలి అక్షరం/నరసింహుల పేట జులై 24: యు.ఎస్.పి.సి.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మూడు అంచల ఉద్యమ కార్యాచరణలో భాగంగా తహసీల్దార్ నరసింహులపేట్ వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు యదుగిరి క్రాంతి కుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ఉద్యోగులకు Cps విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్.విధానం అమలుపర్చాలి. ఉపాధ్యాయులకు బదిలీలు మరియు ప్రమోషన్లు వేసవి సెలవులలో క్రమం తప్పకుండా నిర్వహించాలి,317 బాధిత ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి, కేజీబీవి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల మరియు సమగ్ర శిక్ష (SSA) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అందరికీ 010 పద్దు ద్వారా జీతాలు ఇవ్వాలని, పెండింగ్ DA లు (5)అన్నింటిని మంజూరు చేయాలని, పిఆర్సి గడువు రెండేళ్లు గడిచిపోయినప్పటికీ ప్రభుత్వం నేటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పి ఆర్ సి ప్రకటించకపోవడం శోచనీయమని వెంటనే ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51 శాతం

# యువత మత్తు పదార్థాలను వీడి మంచి మార్గంలో నడవాలి

**● మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్**




తొలి అక్షరం/మరిపెడ జూలై 24: మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని గౌట్ జూనియర్ కాలేజ్ లో మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడున్న ఈ పరిస్థితులలో యువకులు చెడు మార్గానికి ఎక్కువ అలవాటు పడుతున్నారని మద్యానికి బాగా అలవాటు పడి చిన్న వయసులోనే జీవితాలను కోల్పోతూ అనారోగ్యం పాలు అవుతున్నారని అన్నారు అలాగే మరీ ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ లాంటి వాటికి ఎక్కువ అలవాటుపడుతూ ఎంతో విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు ఆ మద్యం గంజాయి మత్తులో తెలియకుండానే అనేక తప్పులు చేస్తూ చిన్న వయసులో దొంగతనాలు మర్డర్లు లాంటివి చేస్తూ క్రిమినల్స్ గా తయారవుతున్నారు అన్నారు ఈ సమాజంలో నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఇప్పుడున్న యువకులందరూ మంచి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకి గ్రామానికి చదువుకునే కాలేజీకి మంచి పేరు తీసుకువచ్చే విధంగా చదువుకొని ఎక్కువ మార్పులు సాధించి గొప్ప గొప్ప శిఖరాలను అధిరోహించాలి అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్ ఎస్సై రాజశేఖర్ ఏఎస్ఐ కోటేశ్వర్రావు గణేష్ మంగ్య తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ జన్మదిన వేడుకలు





పెద్దవంగర జులై 24 (తొలి అక్షరం): మండల బిఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మొక్కలు నాటి ప్రాథమిక పాఠశాలలో పండ్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న,మండల నాయకులు శ్రీరాం సుధీర్,దుంపల సమ్మయ్య,వేముల రఘు, రాసాల సమ్మయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల రమేష్, భూక్యా శ్రీను,నిమ్మల విజయ,కుకట్ల వీరన్న, ప్యాక్స్ డైరెక్టర్ అనపురం రవి, మాజీ ఎంపీటీసీ సుదగని రామ్మూర్తి,మండల సంయుక్త కార్యదర్శి కుందూరు వెంకన్న,మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్,నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు మైలపాక అనిల్,దుంపల వేణు,గిరగని రవి, జటోతు పుల్ సింగ్,యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, శ్రీరాం నవీన్,సంగని శేఖర్ వర్మ,అంగోతు శంకర్,అనపురం రాజు,మండల మైనార్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు యండి శరీబొద్దీన్ చిలుక భిక్షపతి,మంకాలి యాకయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం రాము,మైలపాక యాకయ్య, భూక్యా రవి శనిగారం యాకంబ్రం తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

**● ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్**



తొలి అక్షరం/దంతాలపల్లి జులై 24: "పేదల భవితవ్యాన్ని మెరుగుపరచే పాలన అంటే కాంగ్రెస్ ప్రభుత్వం, అని ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అన్నారు .దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు.గత పదకొండు ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎదురుచూస్తున్న పేద ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపినది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. ప్రజా సంక్షేమ పాలనకు ఇది ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందచేశారు. ఇంకా కార్డులు పొందని వారు మీ సేవా కేంద్రాలు లేదా తహసీల్దార్ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే సూచన ఇచ్చారు.ప్రత్యేకంగా మహిళల హక్కులకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతీ సంక్షేమ పథకాన్ని వారి పేర్ల మీద అమలు చేస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకతగా ఆయన వివరించారు. పేదల సంక్షేమానికి మాత్రమే కాదు, వ్యవసాయ రంగానికి కూడా ప్రభుత్వం నిండు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పంట రుణ మాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం ఉచిత పంపిణీ, సన్నలకు బోనస్ వంటి అనేక పథకాల ద్వారా పేద ప్రజలకు నిజమైన బలమిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వివరించారు.ప్రతిపక్షాలు ఆచితూచి విమర్శలు చేయాలని, వారి కళ్ళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల మధ్యన కూడా సంక్షేమాన్ని త్యాగం చేయని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో పీ విజయ, తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాము, సాదు లింగారెడ్డి, రాంరెడ్డి,కొమ్మినేని రవి, బాలాజీ ,హరికృష్ణ, సతీష్, సురేష్, జిల్లా నాయకులు,మండల నాయకులు,యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**● కోరుతూ యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి**



తొలి అక్షరం/దంతాలపల్లి జులై 24: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ దంతాలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజు మండల తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి జిల్లా మరియు మండల బాధ్యులు టి. రవీందర్, కే. వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి నలభై మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టి, బడి ఈడు పిల్లలు ప్రైవేటుకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనర్ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలతో పాటు జి.హెచ్.ఎం, ఎస్.ఎ, పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులకు షెడ్యూల్ ను విడుదల చేయాలని, 5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఇ హెచ్ ఎస్) మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను, కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యు.ఎస్.పి.సి బాధ్యులు టి సురేంద్ర గుప్తా, పరంకుశ చారి , బొబ్బిలి వెంకన్న, రుద్రమరాజు, సంతోష్, యాకయ్య చిరంజీవి, రామ్మూర్తి, మురళీమోహన్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**● తహసీల్దార్ మహేందర్‌కి వినతిపత్రం అందించిన ఉపాధ్యాయ సంఘ నాయకులు**



పెద్దవంగర జులై 24( తొలి అక్షరం): మండలం లోని తహసీల్దార్ కార్యాలయం లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ పెద్ద వంగర మండల కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండల తహసీల్దారు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, ఎర్ర వెంకన్న, గోడిశాల దేవదాస్, పెండ్లి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.బదిలీలతో పాటు జి.హెచ్.ఎం, ఎస్.ఎ, పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులకు షెడ్యూల్ ను విడుదల చేయాలని, 5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఇ హెచ్ ఎస్ మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను, కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ పెడరేషన్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్.మండల బాధ్యులు చంద్రగిరి ప్రభాకర్, జంగిలి రాజు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, నెక్కొండ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని,వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గోన్నారు.

# మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లామోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం రోజున తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా,గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి,అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కొండ సోమల్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మంచ గోవర్ధన్,దాసరి తిరుమలేష్,దబ్బేటి శైలజ,గుంటి దేవ,సింగిల్ విండో డైరెక్టర్ లు పురుగుల మల్లయ్యా,సామ పద్మా రెడ్డి,కోక బిక్షం,జిల్లా యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్, మొరిగాల శ్రీనివాస్,మహిళా విభాగం పట్టణ అధ్యక్షులు కట్ట ఇంద్రజ్యోతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గణగాని రాజేష్, బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు జంగ శివ,వార్డు అధ్యక్షులు అన్నదాసు విద్యాసాగర్, బోడ శ్రీను,చేతరాశి వెంకన్న,నకిరేకంటి శ్రీను,ఎలాగందుల అమరేందర్, తాటి లక్ష్మణ్,కొణతం మహేందర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ లు పొన్నెబోయిన మచ్చగిరి,దాసరి నవీన్ కుమార్,మైనారిటీ సెల్ నాయకులు ఎండీ జలాల్, ఎండీ అజిమొద్దిన్, కార్మిక విభాగం ఉపాధ్యక్షులు కూరెళ్ళ నాగరాజు, చెడిపెల్లి ఆనంద్,మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్,కొమ్ము సైదులు, యూత్ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, బందెల శ్రీను,అన్నందాసు మచ్చగిరి,కల్వల శోభన్ బాబు, రుద్రపెల్లి గణేష్,బుర్ర వెంకన్న, చుక్క వెంకన్న, జంగ నరేష్,దాసరి నరేష్,ఎలేందర్,పాలడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపెల్లి చంద్రయ్య,కొంపెల్లి రమేష్, కొంపెల్లి మల్లేష్,దండెబోయిన నరేష్, మొరిగాల రాజయ్య, జాగిలాపురం ఉప్పలయ్య, బొల్లం చంద్రశేఖర్,బోడ భాస్కర్,బుంగ ముత్యాలు, జంగ కొమురయ్య, డా,నర్సింగరావు,మన్నే నరసింహ,రామలింగం,తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో దోషులుగా నిర్ధారణ

**● ముగ్గురికి జీవిత ఖైదు ● తీర్పును వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ రఫి ● కోర్టు పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**తొలి అక్షరం/కేసముద్రం జూలై 24:** ఓ హత్య కేసులో దోషులుగా నిర్ధారణ కావడంతో ముగ్గురు వ్యక్తులకు మహబూబాబాద్ జిల్లా ప్రధాన సెషన్స్ న్యాయస్థానం సంచలన తీర్పు గురువారం వెలువరించింది., జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి స్థానిక ఎస్సై తెలిపిన ప్రకటనలో ఈ విధంగా ఉన్నాయి,హత్య కేసులో దోషులకు 302 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ ప్రకారం జీవిత ఖైదును విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ రఫి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం, కోరుకొండపల్లి గ్రామానికి సంబంధించిన మహ్మద్ బాష, ఆయన సోదరుడు మహ్మద్ బాషా మియా తన భూమిలో ట్రాక్టర్ తో దున్నుతుండగా మహమ్మద్ సైదులు, మహమ్మద్ యాకోబు, మహమ్మద్ రఫీ కలిసి కొడవళ్ళతో దాడికి దిగారు. దీంతో మహ్మద్ బాషు అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో మృతుడు బాషు సోదరుడు మహ్మద్ బాష కేసముద్రం పోలీస్ స్టేషన్ లోని అప్పటి ఏఎస్ఐ రాంజీ నాయక్ కు పిర్యాదు చేయడంతో ఎఫ్ ఐ ఆర్ (నెంబర్ 165/2015 పీఎస్, కేసముద్రం) చేసి దర్యాప్తు అధికారి, సీఐ జె . కృష్ణారెడ్డి కి అప్పగించగా సదర ముద్దాయిలని విచారించి కోర్టులో హాజరు పరిచి ఛార్జ్ షీట్ వేయగా ఇట్టి కేసులో మహబూబాబాద్ ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ 11 మందిని విచారించిన పిదప ఇట్టి కేసులో ముగ్గురు ముద్దాయిలకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 25 వేల చొప్పున జరిమాన విధిస్తూ తీర్పు చెప్పినారు. ఇదిలా ఉండగా నేరానికి సంబంధించిన సాక్ష్యాలను న్యాయస్థానానికి సమర్పించి, నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేసిన ఏఎసై ఇస్లావత్ రాంజీనాయక్, దర్యాప్తు అధికారి జె. క్రిష్ణారెడ్డి, అనుసంధాన అధికారి, ఎసై ఎన్. జీనత్ కుమార్, ప్రస్తుత కేసముద్రం ఎస్సై జి. మురళీధర్ రాజు, మహబూబాబాద్ రూరల్ ఎసై దీపిక, సీఐ సర్వయ్య గార్లను, కోర్ట్ పోలీసు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం

**● బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు వద్ద కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో గురువారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ దగ్గర కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ కోరే బిక్షపతి,టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి ,టీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్,టీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మహేష్,బిఆర్ఎస్ మండల నాయకులు గట్టు శంకర్, మజ్జిగ రాంబాబు ,బూడిద వెంకన్న,టీఆర్ఎస్వీ నాయకులు పంజాల రాజు గౌడ్, గట్టు విశాల్, శ్రీధర్, కొమ్మురాజుల నాగరాజ్, లోడి ప్రదీప్ ,కదిరి నవీన్, కూరెళ్ళ వినయ్ ,ఎలిమినేటి మత్స్యగిరి, గంధమల్ల సురేష్, శిగా శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**● ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం గురువారం రోజున పాఠశాలలో ఉపాద్యాయులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అద్వర్యంలో మండల తహశీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి మొమోరాండం అందచేయడంలో భాగంగా ఈ రోజు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మమతకి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు, టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మునగాల కృష్ణారెడ్డీ మాట్లాడుతూ పాఠశాలలు,ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.వంశీకృష్ణ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు టీ. పవన్ కుమార్, టిఎస్ యూటిఎఫ్ సీనియర్ నాయకులు సిహెచ్. బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ భువనగిరి నియోజకవర్గానికి 10 సంవత్సరాలు కేటీఆర్ హెచ్ఎండి ఎ నిధులను అత్యధికంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. భువనగిరి మున్సిపల్ మరియు పోచంపల్లి మున్సిపల్ లోని అన్ని వార్డులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్లకు మరియు భువనగిరి పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఐటీ రంగంలో ముందు వరుసలో ఉంచారని కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి కేటీఆర్ జన్మదిన కానుకగా భువనగిరి నియోజకవర్గం నుండి ఇద్దామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్, రెడ్డి, నీల ఓం ప్రకాష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, నువ్వుల సత్యనారాయణ, అబ్బగాని వెంకటేష్, కాజా అజిముద్దీన్, కడారి వినోద్, కుశంగల రాజు, చెన్న మహేష్, దిడ్డికాడి భగత్, తుమ్మల పాండు, బర్రె రమేష్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్, జడల యాశిల్ గౌడ్,ఎక్బాల్ చౌదరి, కస్తూరి పాండు, కంచి మల్లయ్య, ర్యాకల శ్రీనివాస్, సుధాకర్, ఖాజాం, గాదె శ్రీనివాస్, ఇస్మాయిల్, ముజీబ్, కాలేరు లక్ష్మణ్, అంకర్ల మురళి, ధనుంజయ గౌడ్, పెంట నితీష్, నాగారం సూరజ్, యాస సంతోష్, శాగంటి నరసింహ, గుర్రాల శ్రీశైలం, సైదులు, ఇండ్ల శ్రీనివాస్, నర్సింగరావు, నిలగొండ శివ, మల్లికార్జున్, అశోక్, శ్రీశైలం, చిన్న,ప్రవీణ్, మధు, హీరేకర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


# నిత్యం శ్రమించే నాయకులు కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**● తెలిపిన బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జి క్యామ మల్లేష్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ గురువారం రోజున తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు,యువతకు, మార్గదర్శి,తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన దార్శనికుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కల్లూరి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి గురువారం రోజున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# చేనేత భరోసా పథకం పారాలు జిల్లా జౌళి శాఖ అధికారికి అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో గురువారం రోజున చేనేత కళాకారుల చేనేత భరోసా పథకం అమలు కోసం శివ శంకర్ సిల్క్ సొసైటి అధ్యకులు చింతకింది మల్లేశం, చేనేత కళా కారుల చేతుల మీదుగా జౌళి శాఖ జిల్లా అధికారికి అప్లైకేషన్ పారాలు అందచేయడం జరిగింది. తెలంగాణాలో నేతన్న భరోసా పథకం అమలు కోసం చేనేత కళాకారులు ఈ పథకం చేరేలా విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, అమృతం నరసింహులు, ఎలగందుల సిద్దులు,చేనేత కళాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పొట్టి మర్రి తండాలో తీజ్ పండుగలో పాల్గొన్న మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కేవ్లా తండా మరియు చిన్నలక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్టిమర్రి తండాలలో జరుగుతున్న తీజ్ పండుగ మహోత్సవాలలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్,మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయినాథ్ దేవాలయంలో కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలో గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ఆలేరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహారాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసిన అనంతరం గుడిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ డీసీసీబీ చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జోగులాంబను దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గురువారం రోజు తన కుటుంబంతో కలిసి అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏనూతల వంశీకృష్ణ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని నంది నగర్లో కేటీఆర్ నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం టి.రేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకుడు ఏనూతల వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

**- పట్టణ వాసులకు ఇబ్బందులు కలుగవద్దని అధికారులకు ఆదేశాలు. మహబూబాబాద్ ఎమ్మెల్యే... డాక్టర్ మురళి నాయక**



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 24: భారీ వర్షాల నేపధ్యంలో పోలీసులు,రెవిన్యూ అధికారులు,ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.భారీ వర్షాలు కురిసే నేపధ్యంలో నియోజక వర్గ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ –కేసముద్రం ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని స్థానికులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాల నేపధ్యంలో కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని అధికారులు అత్యవసర సమయాలలో వినియోగించుకోవాలని అన్నారు.

## కాలభైరవ శక్తి పీఠంలో ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ విప్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మహా కాలభైరవ శక్తి పీఠం స్వామి బోధనంద గోసేవశ్రమన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. కాలభైరవ స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ మహా కాలభైరవ శక్తి పీఠం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



# ఉపాధ్యాయ విద్యారంగ పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ
- యుఎస్‌పిసి మండల అధ్యక్షులు జాన్ నాయక్

తొలి అక్షరం/నెక్కొండ జూలై 24: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉపాధ్యాయ విద్యా రంగా పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కారానికి దశల వారి పోరాట కార్యక్రమానికి, తహసీల్దారుల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కి మెమోరాండం నెక్కొండ మండల యు.ఎస్.పి.సి సంఘాల బాధ్యులు జాన్ నాయక్ ,బాలాజీ నాయక్ , పాక శ్రీనివాస్ ,దాసరి కుమారస్వామి, యాదగిరి ,సత్యనారాయణ, రేణుక, జోగయ్య, రఘురామయ్య ,రమేష్, సధాకర్, తదితరులు పాల్గొని, మెమోరాండం అందించడం జరిగినది. ఈ సందర్భంగా యూఎస్పీసీ మండల అధ్యక్షులు జాన్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన విద్యా రంగం ఉపాధ్యాయ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆశించాం. కానీ కొత్త రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు గడిచిన పరిస్థితి గమనిస్తే ప్రభుత్వ విద్యారంగం మరింత నిర్వీర్యం అవుతున్న పరిస్థితిలో మన కళ్ళ ముందు కనబడుతున్నాయి. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగం నిర్లక్ష్యానికి గురి చేయబడింది. గత ప్రభుత్వం కావాలనే విద్యారంగాన్ని విద్వాసానికి




గురిచేసింది. ప్రభుత్వ విద్యా రంగంలో బడ్జెట్ కేటాయింపులు తగ్గించి ఉపాధ్యాయుల సమస్య పట్ల నిర్లక్ష్యల ధోరణి అవలంబించింది. ప్రశ్నించిన, వారిపై నియంతృత్త ధోరణితో కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పింది. మరోవైపు ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడిసిన సంఘాలను అదిరించి, బెదిరించి,వారికి అనుకూలంగా మార్చుకున్నది. ఈ పరిస్థితుల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికుల అసంతృప్తి ఆందోళన పెరిగింది. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచాయి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న బదిలీలు పదోన్నతులు నూతన ఉపాధ్యాయుల నియమాకం చేపట్టి,ఈ ప్రభుత్వం కొంత సానుకూల పరిస్థితులు కల్పించింది, అయినప్పటికీ ఇంకా ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ఈ ప్రభుత్వం జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నది. విద్యా రంగంలో గత ప్రభుత్వా అనుసరించిన విధ్వంసిక విధానాలనే కొంత రూట్ మార్చి, ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నది, ప్రజలందరికీ అందుబాటులో ఉండే జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా కొత్త కొత్త పేర్లతో నూతన పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడమే తప్ప వేరే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని, ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతున్నది. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు నూతన పోస్టులు మంజూరు చేయాలి మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి .మోడల్ స్కూల్ గురుకుల టీచర్లకు హెల్త్ కార్డు ఇవ్వాలి. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 01/07)2023 నుండి అమలు చేయాలి .జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి. గురుకుల పాఠశాల టైం టేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థుల ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి. పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలి.. ఉపాధ్యాయుల యొక్క డి ఏ లను పెండింగ్లో పెట్టడం. సరైనది కాదని తెలియజేస్తూ వెంటనే క్లియర్ చేయవలసింది గా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 24: గార్ల మండలంలోని ములకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పశు వైద్యశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను హాజరు వివరాలను విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టోర్ గది, ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వైద్య సేవలు అందించాలని వైద్య సేవలను నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సబ్ సెంటర్ల వారీగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వైద్యులకు తెలిపారు.పశు వైద్య శాలను సందర్శించి గ్రామాలలో ఎలాంటి పశు వైద్య సేవలు అవసరం ఉన్న (1962) నెంబర్ లో సంప్రదించాలని నిత్యం సంచార పశు వైద్య వాహనం అందుబాటులో ఉంటుందని అన్నారు. సీజనల్ ప్రభావం దృష్ట్యా పశుసంపదకు ఎలాంటి నష్టం





వాటిల్లకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ షెడ్యూలు ప్రకారం టీకాలు, వ్యాక్సిన్లు వేయాలని సంబంధిత పశు వైద్యాధికారులకు సిబ్బందికి సూచించారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు ఆహార డైట్ మెనూ పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా పక్కాగా డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థుల యొక్క మేధస్సును వెలికితీయాలని, ప్రతి సబ్జెక్టు వారీగా విద్యా బోధనలు కొనసాగించాలని, విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులు, నిత్యం పరిశీలించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, టాయిలెట్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఆదేశించారు.పాఠశాలకు విద్యార్థుల యొక్క హాజరు శాతం పక్కాగా నమోదు అయ్యేవిధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, స్థానిక పశు వైద్య అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నారు.

# సొంత ఊరిపై మమకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కశీరబోయిన లింగయ్య యాదవ్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 24: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం సొంత ఊరుపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాల్పంచుకుంటున్నారు అరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆరూరు గ్రామం యాదవ సంఘం అధ్యక్షులు, శ్రీ మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త కశీరబోయిన లింగయ్య యాదవును గ్రామ ప్రజలు అభినందించారు.అనంతరం కీర్తిశేషులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డినీ నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తుమ్మల నరసయ్యను ఆదర్శంగా తీసుకొని సొంత నిధులు వెచ్చించి గ్రామంతో పాటు మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. 1998లో హెల్త్ క్యాంపు పెట్టి వృద్ధులకు స్టాండ్ల కర్రలు ఏర్పాటు చేశారు. 2004లో గ్రామంలో ఎల్ఈడీ లైట్లు 50 ఏర్పాటు చేయించారు.గ్రామంలో కొన్ని వీధులలో లైట్లు ఏర్పాటు చేయాలని సెక్రెటరీ సోమవారం అడగడంతో 25 ఎల్ఈడి లైట్లు గురువారం రోజున ఇప్పించినారు. గణేష్ దుర్గమ్మ విగ్రహాలకు విరాళం అందజేయడం జరిగిందని అన్నారు.గత 20 సంవత్సరాల నుండి చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద వచ్చిన భక్తులకు చలివేంద్రం కంటిన్యూగా ఏర్పాటు చేస్తున్నానని,ఒక్కసారి అన్నదానం ఏర్పాటు చేశానని తెలిపారు.బీహార్ వలస కూలీలకు కరోనా సమయంలో సైకిళ్లు నిత్యవసర వస్తువులు అన్నదానం ఏర్పాటు చేశానని,గత 20 సంవత్సరాల క్రితం అమ్మానాన్న ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు చేశానని,అరూరు గ్రామంలో మల్లన్న గుడివద్దకు వచ్చిన భక్తులకు ఒక్క సంవత్సరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినానని తెలిపారు. ప్రతి సంవత్సరం వలిగొండ అరూరు చౌరస్తా దగ్గర,ఆరూరు గ్రామం స్టేజ్ దగ్గర 13 సంవత్సరాల నుండి కంటిన్యూగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నానని ఈ సేవ కార్యక్రమాలు చేయటానికి భగవంతుని కృప అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, బిజెపి జిల్లా నాయకులు సిఎన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మాజీ





సర్పంచ్ తుమ్మల దామోదరు, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల సంతోష్, తుమ్మల మురళి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, కాంగ్రెస్ సేవాదళ్ యాదాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ కొప్పుల బాలరాజు ,మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, దామెర అంజయ్య, మర్రి ముత్యాలు , ఆకుల మచ్చగిరి, చిలుకమర్రి శ్రీను, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, పోలేపాక చెమ్మయ్య, కాట బాలరాజ్, పసల ఇన్నయ్య, ఆవుల సత్యనారాయణ, ఆవుల స్వామి, సుక్క రామచంద్రం, కోయగుర మధు, ఆవుల అంజయ్య, రామకోటి ప్రసాద్, ఎలిమినేటి వెంకట్, బత్తుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్



తొలి అక్షరం/కేసముద్రం జూలై 24: కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన,ఎస్సీ బాలుర హాస్టల్ ను మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్, త్రాగునీటిని, టాయిలెట్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరావు, మాజీ ఉపసర్పంచ్ రఫీ,ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్,బండారు దయాకర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం కరపత్రాల పంపిణీ

● నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య




**తొలి అక్షరం/రామన్నపేట జూలై 24:** రామన్నపేట పట్టణ కేంద్రంలో రామన్నపేటను పునర్విభజనలో భాగంగా నియోజకవర్గంగా ప్రకటించేంతవరకు అందరం సంఘటితమై పోరాడి సాధించుకుందామని అన్ని వివరాలతో కూడిన కరపత్రాలను షాప్ టు షాప్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీఅధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య గౌరవ అధ్యక్షులు రెబ్బస్ రాములు ,ప్రధాన కార్యదర్శి బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మన రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అవకాశాలు,అర్హతలు ఉన్నాయని పాత నియోజకవర్గమైనందున పునర్విభజనలో భాగంగా రామన్నపేట కే ఇచ్చే అవకాశం ఉన్నందున మనందరిస్పందనతో కదిలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి మన రామన్నపేటని మనం కాపాడుకుందాం అని, 1952లో ఏర్పడిన రామన్నపేట నియోజవర్గం 2008 వరకు 56 సంవత్సరాలు కొనసాగిందని, 2009లో రద్దయ్యిందని, తెలంగాణ రాష్ట్రంలో 119 సీట్లకు గాను ఇంకా 34 కొత్త నియోజకవర్గాలు పునర్విభజన లో భాగంగా ఏర్పడతాయని అయితే పాత నియోజవర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు కావున మన రామన్నపేట కూడా ఇవ్వడానికి అవకాశం ఉన్నందున మరి మన నియోజకవర్గాన్ని మనం కాపాడుకుందామని, ఇంత ముందే వచ్చిన ఆర్డీవో ఆఫీసు , డిఎస్పి ఆఫీసు, మున్సిపాలిటీ వచ్చిన వాటిని కాపాడు కోలేకపోయామని , స్పందించేవారు లేక పోయాయని, రాచకొండ పరిధిలో ఉన్నటువంటి యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం నియోజకవర్గమైతే అన్ని రకాలుగా అబివృద్ధి చెందుతుందని, వ్యాపార లావాదేవీలు కూడా బాగా సాగె అవకాశాలు ఉన్నందున, ప్రజలంతా ఏకమై సకలజనుల మాదిరి మా రామన్నపేట మాకు కావాలని కొట్లాడి సాధించుకుందామని వారు అన్నారు... కరపత్రాలు పంపిణీ చేసిన వారిలో సాధన కమిటి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, వర్కాల గోపాల్, పరిటాల రవి, ప్రచార కార్యదర్శి జెట్టి శివప్రసాద్, ఉపాధ్యక్షులు బందెల అశోక్, ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి, ఎర్ర బిక్షపతి, బాలగోని నరసింహ,నర్సింహ్మా చారి పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 24:**రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారులు ఎస్కే చాంద్ సార్మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గోరిగే నరసింహ ఎండి అమీర్ మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ వివిధ గ్రామాల అధ్యక్షులు గర్దాస్ విక్రమ్ గంగుల రాఘవరెడ్డి నాయకులు బండ ఉపేందర్ రెడ్డి బొడ్డు అల్లయ్య కేస వీరస్వామి ముప్పిడి దయాకర్ జెట్టి శివ ప్రసాద్ బొడ్డుపల్లి రాజు కంచి నరసింహ ఎడ్ల రామచంద్రారెడ్డి మోటి రవీందర్ జాల అమరేందర్ రెడ్డి బొలుగుల కృష్ణ ఎండి మోసబ్ శివరాత్రి కుమార్ ఎండి అంజద్ కడారి శివ వంగాల యాదయ్య నోముల సైదులు సింగం మల్లేశం నల్ల సైదులు ఎడ్ల సురేష్ వంగాల సంపత్ గట్టు శేఖర్ వంగాల బాబు కుక్కు సాయి మల్లేశం రాజు శ్రీకాంత్ శివ గణేష్ సాయి సైదులు రాము శంకర్ సత్తయ్య యాదయ్య శ్రీను వెంకటేశం తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా బిఆర్ఎస్ యువనాయకులు కాట సుధీర్, చంద్రకాంత్ పుట్టినరోజు వేడుకలు

● శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో బిఆర్ఎస్ యువనాయకులు కాట సుధీర్, చంద్రకాంత్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ బి ఎస్ సుధీర్, జెడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,మొగ్ర జనార్దన్ రెడ్డి,యువ నాయకుడు శివచారి,దినేష్ సాగర్,సాగర్, గుట్ట రాజు, మల్లేష్, నడి కూడా సంతోష్, రాఘవేందర్, ఉమా మహేష్,గోపాల్ గౌడ్,మధు, చంద్రకాంత్ మరియు బిఆర్ఎస్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

● బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం గురువారం రోజున బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో గూదే మధుసూదన్ అధ్యక్షతన రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోత్కూర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో పాల్గొనడం జరిగింది.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నదని నిధులు వివరించాలి,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవినీతిని కూడా ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలి అప్పుడే ప్రజలు బిజెపి వైపు నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రబారి పోచం సోమయ్య, ఎంపీటీసీ ప్రబారి షేక్ సయ్యద్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భీమిడి తిరుమల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, ఉపాధ్యక్షులు బాల నరసయ్య, గుంటి సతీష్,మండలకార్యదర్శి బండ నరసింహ, కోషధికారి కడమంచి సైదులు, నాయన ఉపేందర్, నల్లపోగుల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆకలి తీర్చేదే కాంగ్రెస్ పార్టీ

● కొత్త రేషన్ కార్డుల లబ్ధి దారులకు అడ్డర్ కాపీలు అందచేసిన ఎస్టి సెల్ రాష్ట కో అడినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 24:** మహబూబాబాద్ జిల్లా సుందరయ్య నగర్ తండా 15వ వార్డ్ గుమ్మునూర్ మున్సిపాలిటీ పరిది లో కొత్త రేషన్ కార్డు ల లబ్ధిదారుల కు అడ్డర్ కాపీలు ఇవ్వడం జరిగింది. ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు జారీ చేసేది. కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం. పార్లమెంటు సభ్యులు పొరిక బలరాంనాయక్,శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్,ట్రైకా చైర్మన్ తేజవాత్ బెల్లయ్య నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భారత్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు ఎస్టీ సెల్ రాష్ట్ర కో అడినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు అడ్డర్ కాపీలు పంపిణి చేశారు. 4.76 లక్షల కొత్త రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసారని అన్నారు.రేషన్ పథకంలో మరో మైలురాయికి చేరిందని దీంతో మొత్తంగా ఇప్పటివరకు 15.53 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయ లక్ష్మి, సంపంగి రామచ్చేంద్రు, అల్లి దుర్గేష్,బిల్ కలెక్టర్ శ్రీను గౌడ్,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు,ముంజాల రాజేందర్ గౌడ్, ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెన్నా సీతారాములు , ఓబీసీ సెల్ టౌన్ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు తేజవాత్ శంకర్ నాయక్, , ఎస్కే యాకుబ్ పాషా మైనార్టీ నాయకులు, ఎస్కే గఫూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్త యుగంధర్ రెడ్డి జిల్లా రైతు కూలీ సంఘం, అధ్యక్షుడు,, బోడ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోడ సుందర్, ఆంగ్లి, దేవి,రాధా, హమ్మి, క్రాంతి,కమ్లి,సుక్కి, మంగ్లీ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

# జంక్షన్ ఏర్పాటు అన్నింటికీ ఇబ్బందే...



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 24:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జంక్షన్ను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది. సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడి వేలాదిమంది భక్తులు పూజలను నిర్వహిస్తుంటారు. నిత్యం రద్దీగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతుంటాయి. అంబేద్కర్ విగ్రహం దగ్గర అనేక రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు ఆందోళనలు జరుగుతుంటాయి. జిల్లా కోర్టుల సముదాయం ఈ ప్రాంతంలోనే ఉన్నందున జిల్లా నలుమూలల నుండి వివిధ కేసుల కోసం వందలాదిమంది వస్తుంటారని అడ్వకేట్స్ జడ్జి లు ఈ ప్రాంతంలోనే వెళుతుంటారని వందలాది బైక్స్ ఇక్కడే పార్కింగ్ చేస్తుంటారని అన్నారు. ఈ ప్రాంతంలో చేస్తున్న జంక్షన్ పనులు వేలాదిమందికి ఇబ్బందే అన్నారు కావున ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని మున్సిపల్ అధికారులకు కోరారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, మేక వీరన్న,ఆబోతు అశోక్, మంద శంకర్, తండా శ్రీనాథ్, మేక వెంకటేష్, ప్రసాద్, జూలకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు: చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో వివేకానంద సెంటర్లో రామన్నపేట సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు ,ఆధ్వర్యంలో చైన్స్ స్నాచింగ్ బెట్టింగ్ యాప్ గాంజా మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ప్రజలు పనుల నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు బంగారం డబ్బులు భద్రపరచుకోవాలని మొబైల్ ద్వారా ఫేక్ ఐడీలతో లింకులు వచ్చినట్టయితే ఎవరు కూడా ఓపెన్ చేయకూడదని మొబైల్లో వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని. పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో మెడలో ఉండే చైన్స్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్టు అయితే వెంటనే 100కు బెయిల్ చేయాలని. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని గాంజా వంటి మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకుంటే వెంటనే పోలీస్ సమాచారం ఇవ్వాలని అసాంఘిక కార్యకలాపాలకు గ్రామాలలో ఎవరు పాల్పడ్డారు మాకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు.



# కేసముద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/కేసముద్రం జూలై 24:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో మండలాల్లోని అనేక గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు..

# ఘనంగా కేటిఆర్ పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జులై 24:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సామాజిక వేత్త , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి , సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి కే టి ఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . వారు ఆయూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారికి యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న బోగారం యువకులు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 24:** మాజీ మంత్రివర్యులు తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకుంటూ, రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన కార్యకర్తలు రక్తదానం చేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, రామన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం,మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, కందగట్ల నవీన్ కుమార్, కందగట్ల నితీష్ కుమార్, బడుగు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ జర్నలిస్టుల మధ్యన షాద్ నగర్ పోలీస్ నిఘా కృష్ణ జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** యువ జర్నలిస్ట్, పోలీస్ నిఘా యువ పాత్రికేయులు క్రిష్ణ (క్రిష్) జన్మదిన వేడుకలు సీనియర్ ఆత్మీయ జర్నలిస్ట్ ల మధ్యన ఘనంగా జరుపుకుపున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లు మాట్లాడుతూ.. ప్రతి రోజు సరికొత్త వార్త కథనాలతో ముందుకు వెళ్తున్న శ్రేయోభిలాషి కృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, జర్నలిస్ట్ గా మరింతగా ముందుకు సాగాలని,ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని, అందుకు భగవంతుడు మరింత ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకలలో సీనియర్ జర్నలిస్ట్ లు కేపీ, రంగన్న, సంజయ్, శరత్ కుమార్, సరాపు రమేష్, లక్కాకుల రమేష్, రాఘవేందర్, నర్సింహా రెడ్డి, రాకేష్ ,భైరమోని మహేష్, ఇక్బాల్, వారణాసి జగన్, రవితేజ, బాలు(ఎస్బి) పాల్గొన్నారు.



# ఉపాధి మార్గదర్శకుడు... మాజీ మంత్రి కేటీఆర్

**● మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ● షాద్ నగర్ ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ● సర్కార్ దావాఖానలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ ● పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు ● జానంపేట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు ● సోలిపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జన్మదిన కానుకల పంపిణీ ● జన్మదిన వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఉపాధి రంగానికి మార్గదర్శకులుగా నిలిచిన గొప్ప మేధావి, ఉపాధి సృష్టికర్త మాజీ మంత్రి కేటీఆర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని సర్కార్ దవాఖాన ఆవరణలో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, స్వరాష్ట్రం సాధించుకున్న అనంతరం, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలకు పురుడు పోసి వేలాది మంది యువతకు ఉపాధిని కల్పించిన ఘనుడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలోనే హైదరాబాద్ ఐటీ రంగంలో మొదటి స్థానంలో నిలిచిందంటే అందుకు ప్రధానకారకులు కేటీఆర్ అనే విషయం ప్రతి ఐటీ నిపుణుడికి తెలుసని చెప్పారు. పార్టీ శ్రేణులను సైతం ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. కేటీఆర్ ఇలాంటి వ్యక్తి తెలంగాణ ప్రజలకు ఎంతో అవసరమని, ఆయన పనితీరు నేటితరం యువతకు, రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఇందులో భాగంగానే సర్కారు దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. దవఖాన ఆవరణలో పార్టీ శ్రేణుల మధ్య కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జానంపేట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సోలిపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జన్మదిన కానుకలను అందజేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శులు వీరేశం, రవి యాదవ్, సీనియర్ నాయకులు కడెంపెల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ, లక్ష్మీనరసింహా రెడ్డి, జిల్లెల వెంకటరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నందిగామలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**● మొక్కలు నాటి, రోగులకు పండ్లు బ్రేడ్లు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/నందిగామ, జులై 24:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా నందిగామ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మొక్కలు నాటి, రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/కాజీపేట జులై24:** మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ కాజీపేట బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అనేక సామాజిక సేవలు లక్షణాదిమంది జరుపుకుంటున్న ఈ వేడుకల్లో భాగంగా కాజీపేట బిఆర్ఎస్ శ్రేణులు ఉద్యమకారులు మహిళలు చెట్లు నాటడం పండ్లు పంచడం ఆటో డ్రైవర్లకు డ్రెస్ కోడ్ ఇవ్వడం తో పాటు అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. **హౌస్ ఆఫ్ జాయిలో కేటీఆర్ బర్త్ డే వేడుకలు** బిఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు కాజీపేట లోని మానసిక వికలాంగుల కేంద్రం హౌస్ ఆఫ్ జాయ్ లో 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ కేక్ కట్ చేసి ఫ్రూట్స్, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, ఎండి సోని, కొండ్ర శంకర్, మాచర్ల ప్రభాకర్, కృష్ణ, గబ్బెట కరుణాకర్, పార్లపల్లి రాజేష్, చిట్టోజ్ వరప్రసాద్, సందీప్, గౌరీ శంకర్, మైలారం శంకర్, బండి చందర్, పరితల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో సోలార్ సిసి కెమెరాలు..

**● మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల ఔదార్యం**

**● స్వగ్రామంలో బడికి సేవలు..**



**తొలి అక్షరం/కేశంపేట, జులై 24:** తన స్వగ్రామంలో పిల్లలు చదివే సర్కారు బడికి సేవలు అందించి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల తన ఔదార్యాన్ని చాటారు. పాఠశాలలో రక్షణలో భాగంగా కేశంపేట మండలం పాపిరెడ్డి గూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోలార్ సిసి కెమెరాలను ఆమె ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు, బాలికలు ఉంటారని వారి రక్షణ నిమిత్తం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.



# వారిది విధ్వంసం.. మాది విద్యాభివృద్ధి..

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ● ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి నేపథ్యంలో ఎమ్మెల్యేను కలిసిన పూర్వ విద్యార్థులు ● తమ పాఠశాల అభివృద్ధి చేస్తున్నందుకు స్థానిక పూర్వ విద్యార్థుల కృతజ్ఞతలు..**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 24:** గత పాలకులు విద్యను విధ్వంసం చేశారు.. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు.. మా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.. విద్యార్థులకు అన్ని సదుపాయాల కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంది.. అంటూ ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంకల్పించిన నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఆయనను కలుసుకున్నారు. పురపాలిక పరిధిలోని 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, పూర్వ విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని కూడా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమంత తాముగా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చిన ఫోటో విద్యార్థులను ఎమ్మెల్యే ఎల్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, 12వ వార్డుకు చెందిన ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, గంగమోని సత్యం, మేడిగ వీరేష్, నందిగామ నరసింహ, వెంకటేష్ గౌడ్, గంగమోని సత్తయ్య, బాలకృష్ణ, ప్రభాకర్, కురువ గడ్డ భాను, కడమోని గణేష్, వీరాంజనేయులు, కొక్కు సునీల్, రామాంజనేయులు, శివ, మంగలి రఘు, మంగలి శ్రీకాంత్, కుమ్మరి రవితేజ, కుమ్మరి శ్రావణ్, గండ్రాతి సాయి, శ్రీకాంత్, కమ్మరి మహేష్, కమ్మరి రంజిత్, కడమోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విలీనానికి పేరెంట్ డిమాండ్

**● ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం**

**● తక్షణ చర్యలకు డిమాండ్**

**● అక్రమ డిప్యూటేషన్లపై అభ్యంతరం**



**తొలి అక్షరం/రామన్నపేట,జూలై24:** రామన్నపేట మండలంలోని పది లోపు విద్యార్థుల సంఖ్య ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సమీపంలోని, అధిక విద్యార్థులు ఉన్న ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయాలని రామన్నపేట మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల పేరెంట్ నోముల శంకర్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ)మండల విద్యాశాఖ అధికారి (ఎంఐఓ)లకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ నిధులు, ఉపాధ్యాయుల వృధా నివారణకు,విద్య నాణ్యత పెంపునకు ఈ చర్య అవసరమని ఆయన పేర్కొన్నారు. **విలీనం చేయాల్సిన పాఠశాలలు,కారణాలు: నోముల శంకర్ తన విజ్ఞప్తిలో పలు పాఠశాలలను ఉదహరిస్తూ వాటి విలీనానికి గల కారణాలను వివరించారు:రామన్నపేట మండల కేంద్రంలోని యూపీఎస్ పాఠశాల:** ఈ పాఠశాలలో కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.సరైన ప్రచారం చేసి ఉంటే కనీసం 30 అడ్మిషన్లు వచ్చే అవకాశం ఉందని కాబట్టి ఈ పాఠశాలను 300 మీటర్ల దూరంలో ఉన్న మరో పాఠశాలలో విలీనం చేయాలని ఆయన సూచించారు. **లక్ష్మాపురం ప్రభుత్వ హైస్కూల్:** ఇక్కడ పది లోపు విద్యార్థులు,ఆరుగురికి పైగా ఉపాధ్యాయులు ఉన్నారని శంకర్ తెలిపారు. ఉపాధ్యాయులు ప్రచారం చేయడంలో విఫలమవడం వల్ల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం కోల్పోతున్నారని, కాబట్టి ఈ పాఠశాలను రామన్నపేటలోని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని కోరారు. **శోభనాద్రిపురం, నిదానపల్లి గ్రామ పాఠశాలలు:** ఈ రెండు గ్రామాల్లోని పాఠశాలల్లో పది లోపు విద్యార్థులు ఉండగా ప్రతి పాఠశాలలో ఇద్దరికంటే ఎక్కువ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రచార లోపం వల్ల తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలను నీర్నంల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని సూచించారు. **బాచుప్పల గ్రామ పాఠశాల:** ఐదు లోపు విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న ఈ పాఠశాలను సూరారం ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని కోరారు. **తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాల:** తక్కువ విద్యార్థులు ఉన్నందున ఈ పాఠశాల విద్యార్థులను కూడా సూరారం ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని శంకర్ అభిప్రాయపడ్డారు. **కుంకుడుపాముల ప్రభుత్వ పాఠశాల:** ఐదు లోపు విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలను ఎన్నారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని కోరారు. **దుబ్బాక హైస్కూల్:** విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున ఈ పాఠశాల విద్యార్థులను రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని సూచించారు. **కొమ్మాయిగూడెం ప్రభుత్వ పాఠశాల:** ఈ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. **ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం:** కొంతమంది ఉపాధ్యాయుల పనితీరుపై శంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి కూడా పాఠశాలకు రావడం లేదని, తాము జిల్లా స్థాయి యూనియన్ నాయకులమని, మంత్రులు బంధువులని చెప్పి వారానికి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తున్నారని ఆరోపించారు. వారి నివాసం, హాజరు సమయాలు ఎవరికీ తెలియడం లేదని, ఇలాంటి ఉపాధ్యాయుల వల్ల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుంటే, కొంతమంది ఉపాధ్యాయులు ఎలాంటి సెలవులు పెట్టకుండానే యూనియన్ లీడర్లమని ఇష్టానుసారం వ్యవహరించడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని అన్నారు. **తక్షణ చర్యలకు డిమాండ్:** తక్షణమే స్థానిక ఎంఈఓ,డీఈఓ అధికారులు అలాంటి పాఠశాలలను గుర్తించి, సమయపాలన పాటించని, ఎలాంటి లీవ్ లెటర్ లేకుండా వారానికి మూడు రోజులు వచ్చి, మిగిలిన మూడు రోజులు తోటి ఉపాధ్యాయులతో "మేనేజ్" చేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్ డిమాండ్ చేశారు. **అక్రమ డిప్యూటేషన్లపై అభ్యంతరం:** యూనియన్ల పేరుతో, ప్రభుత్వ పెద్దల పేరుతో అక్రమ డిప్యూటేషన్లకు ఎవరైనా ముందుకు వస్తే, అలాంటి సంఘాలతో వారితో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఇలాంటి అక్రమాలకు అధికారులు తావివ్వకుండా చూడాలని ఆయన కోరారు. ఈ అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.